ఆకాశవాణి, హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 20.08.2024 సమయం: 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు అత్యంత అప్రమత్తంగా వుండాలని రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు.
2. తెలంగాణ తల్లి విగ్రహాన్ని రాష్ట్ర సెక్రటేరియట్ ఆవరణలో ప్రతిష్టిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.
3. రాష్ట్రంలో రైతులందరికి భేషరతుగా పంట రుణ మాఫీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎల్లుండి రాష్ట్రవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు చేయాలని భారత రాష్ట్ర సమితి – నిర్ణయించింది.
4. దేశంలోని అన్ని ఆసుపత్రుల్లో భద్రతను పెంచాలని కోరుతూ కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ – అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్య సంస్థలకు లేఖ రాసింది.

PONGULETI

రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు అత్యంత అప్రమత్తంగా వుండాలని, ప్రజా జీవనానికి ఆటంకం కలిగించే పరిస్థితులను ఎదుర్కొనేందుకు సత్వర చర్యలు చేపట్టాలని రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. వచ్చే ఐదు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికలను దృష్టిలో వుంచుకొని, ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు జిల్లా పాలనా యంత్రాంగాలు పూర్తి సన్నద్ధతతో వుండాలని కూడా మంత్రి సూచించారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి మంత్రి – ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితోను, జిల్లాల కలెక్టర్లతోను వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇవేకాకుండా కొత్త రెవిన్యూ చట్టం 2024, ధరణి దరఖాస్తులు, లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం ఎల్.ఆర్.ఎస్ పైన కూడా మంత్రి చర్చించినట్టు ఒక అధికార ప్రకటనలో తెలియజేశారు. రాగల ఐదు రోజుల్లో వాతావరణ పరిస్థితుల ఆధారంగా జిల్లా కలెక్టర్లు తమ తమ జిల్లాల్లో పాఠశాలలకు సెలవులు ప్రకటించే విషయంలో వారే నిర్ణయం తీసుకోవచ్చని మంత్రి సూచించారు. పల్లపు ప్రాంతాలు, వరదలకు గురయ్యే ప్రాంతాల్లో పరిస్థితిని సమీక్షించి, అక్కడ సరైన భద్రతా చర్యలు తీసుకోవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. పురపాలక సంఘాలు, మెట్రో వాటర్ బోర్డు, ట్రాఫిక్ విభాగాలు సమన్వయంతో కృషి చేసి ప్రజలు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రతి కలెక్టరేట్ పరిధిలోను ఒక కంట్రోల్ రూమును ఏర్పాటు చేయాలని సూచిస్తూ ప్రభుత్వం అన్ని సమయాల్లోను ఎటువంటి సహాయం చేయడానికైనా సిద్ధంగా వుంటుందని హామీ ఇచ్చారు.

PN

WEATHER

కాగా, హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో ఈ తెల్లవారుజామున భారీ వర్షం కురిసింది. మేడ్చెల్ మల్కాజ్ గిరి, వనపర్తి, హనుమకొండ, ఖమ్మం, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, నల్గొండ, నిజామాబాద్, రంగారెడ్డి, సిద్ధిపేట జిల్లాల్లో చాలా ప్రాంతాల్లో గడిచిన 24 గంటల్లో భారీ వర్షం కురిసింది. హైదరాబాద్ లో హఠాత్తుగా కురిసిన భారీ వర్షం వల్ల చాలా ప్రాంతాలు, కాలనీలు నీట మునిగాయి. జి.హెచ్.ఎమ్.సి సంబంధిత ఇతర శాఖల సిబ్బంది వర్షపు నీటిని తోడివేసేందుకు చర్యలు చేపట్టాయి. ఇదిలా ఉండగా, అదిలాబాద్, కొమరం భీం అసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కరీంనగర్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట్, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో రానున్న 24 గంటల్లో భారీ వర్షాలు కురవవచ్చునని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. అలాగే రానున్న 5 రోజుల్లో రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురవవచ్చునని కూడా తెలిపింది. కాగా యాదాద్రి భువనగిరి, జోగులాంబ గద్వాల్, నారాయణపేట జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షపాతం నమోదైంది.

PN/SDP

తెలంగాణ తల్లి

తెలంగాణ తల్లి విగ్రహానికి తెలంగాణ అధికార పీఠమైన సెక్రటేరియట్ సముచితమైన స్థానమని, అక్కడ తెలంగాణ తల్లిని సగర్వంగా, సగౌరవంగా ప్రతిష్ఠిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో సరి స్పష్టం చేసారు. ఈ రోజు రాజీవ్ గాంధీ జయంతి వేడుకలలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు అంశాన్ని ప్రస్తావించిన ముఖ్యమంత్రి.... డిసెంబర్ 9న సచివాలయం ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పూర్తి

ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణా తల్లి విగ్రహ ఏర్పాటు స్థలం, ఏరియా డిజైన్ ప్రణాళికలపై అధికారులతో చర్చించారు.అనతరం ముఖ్యమంత్రి తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు సచివాలయ ఆవరణను పరిశీలించారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహం ఉండాలని ఆయన సూచించారు.

PN

BRS

రాష్ట్రంలో రైతులందరికి భేషరతుగా పంట రుణ మాఫీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎల్లుండి రాష్ట్రవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు నిర్వహించాలని భారత రాష్ట్ర సమితి – బి.ఆర్.ఎస్ నిర్ణయించింది. రుణ మాఫీ వాగ్దానాలను నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తూ రాష్ట్ర వ్యాప్తంగా మండళ్ళు, నియోజకవర్గం కేంద్రాల్లో ఆందోళనలు నిర్వహిస్తారు. పంట రుణాలను మాఫీ చేసే ప్రక్రియలో కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చును తగ్గించుకునేందుకు అనవసరమైన షరతులు విధించి, రైతులందరికీ రుణ మాఫీ పథకాన్ని నెరవేర్చడంలో విఫలమైందని బి.ఆర్.ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కె.తారక రామారావు ఆరోపించారు. ఇదిలా ఉండగా, పలు ప్రాంతాల్లో రైతులు తమ రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ వీధుల్లోకి వచ్చి ఆందోళనలు చేపట్టారు. ఖమ్మం జిల్లాలోని పేమ్సూర్ మండల ఎంపీడిఓ కార్యాలయం ఎదుట రైతులు పెద్ద ఎత్తున రాస్తా రోకో నిర్వహించారు. అలాగే కొత్తగూడెం జిల్లాలోని చంద్రుగొండ రైతు వేదిక వద్ద కూడా రైతులు ఆందోళన నిర్వహించారు. బేషరతుగా పంట రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 28న రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్ల వద్ద నిరసన ప్రదర్శనలు నిర్వహించాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం పిలుపునిచ్చింది. రైతు సంఘం నాయకులు గుర్రం అచ్చయ్య, ఎమ్.నాగేశ్వరరావు, ఆవుల

వెంకటేశ్వర్లు ఖమ్మంలో మీడియాతో మాట్లాడుతూ... ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 2 లక్షల రూపాయల వరకు రైతుల పంట రుణాలను మాఫీ చేస్తామని వాగ్దానం చేసిందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 9 నెలలు గడిచినప్పటికీ, పంట రుణాల మాఫీ హామీ పూర్తిగా నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు.

పి.ఎస్/పిటిసి భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం

PREZ – GEOSEIENCE

దేశంలో ప్రకృతి వైపరీత్యాలను ముందుగానే తెలుసుకునే విధానం వుండాలని, తద్వారా ఆస్తి, ప్రాణ నష్టాన్ని తగ్గించవచ్చని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పునరుద్ఘాటించారు. ఈరోజు రాష్ట్రపతి భవన్ లో జాతీయ భూవిజ్ఞాన శాస్త్ర అవార్డులను ప్రదానం చేసిన సందర్భంగా ప్రసంగిస్తూ ముర్ము – కొండచరియలు విరిగిపడే ప్రమాదమున్న అన్ని రాష్ట్రాల్లోను ముందస్తు హెచ్చరికలు చేసేందుకు కోల్ కత్తాలో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. 2047 కల్లా భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలంటే, ఖనిజ ఉత్పత్తిలో స్వయం సమృద్ధి దేశంగా మారాలన్న అవసరం ఎంతైనా వుందన్నారు. ఈ నేపథ్యంలో ఖనిజ రంగంలో అభివృద్ధి కోసం అనేక చర్యలు చేపట్టినట్టు చెప్పారు. దేశాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు మాత్రమే పలు సంస్కరణలు, ఆవిష్కరణలు చేపట్టడమే కాకుండా, ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షణ పొందేందుకు కూడా వీటిని చేపట్టినట్టు తెలియజేశారు. 12 విభాగాల్లో 21 మంది భూ విజ్ఞాన శాస్త్రవేత్తలకు ద్రౌపది ముర్ము జాతీయ భూవిజ్ఞాన శాస్త్ర అవార్డులను ప్రదానం చేశారు.

NSD

LETTER

దేశంలోని అన్ని ఆసుపత్రుల్లో భద్రతను పెంచాలని కోరుతూ కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ – అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్య సంస్థలకు లేఖ రాసింది. భద్రతా చర్యల్లో భాగంగా – ప్రవేశ, బహిర్గత మార్గాలు, కారిడార్ లు, చీకటిగా వుండే ప్రదేశాలు, సున్నితమైన మార్గాలతో సహా ముఖ్యమైన ప్రదేశాల్లో హై రిజల్యూషన్ కలిగిన సిసి టీవి కెమెరాలను సరిపడిన సంఖ్యలో అమర్చాలని లేఖలో పేర్కొంది. అత్యవసర పరిస్థితుల్లో సత్వరమే స్పందించేందుకు కంట్రోల్ రూమ్ ను కూడా ఏర్పాటు చేయాలని కోరింది. ఆసుపత్రుల ప్రాంగణాల్లో పరిస్థితులను గమనించి, గట్టి నిఘా పాటించేలా సరైన శిక్షణ పొందిన భద్రతా సిబ్బందిని సరిపడా సంఖ్యలో నియమించాలని ఆదేశించింది. ఆసుపత్రుల ప్రవేశ, బహిర్గత మార్గాల్లో ఎవరు వస్తున్నది, వెళుతున్నది గట్టిగా పర్యవేక్షించాలని, అధికార సిబ్బంది తమ గుర్తింపు కార్డులను తప్పనిసరిగా ప్రదర్శించే నియమాన్ని తప్పనిసరిగా పాటించాలని సూచించింది.

NSD

కరీంనగర్

కేంద్ర, రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ పథకాలు రెండు కండ్లుగా భావించినప్పుడే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుంది అని కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. జిల్లాలో ఈరోజు మంత్రి వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అధికారులు – కేంద్ర, రాష్ట్ర సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా కృషి చేయాలని సూచించారు. అనంతరం బండి సంజయ్ కుమార్ మీడియా తో మాట్లాడుతూ - రైతు

రుణమాఫీ, ఆరు గ్యారంటీ పథకాల హామీల పై చర్చ నుంచి దృష్టి మళ్లించేందుకే కాంగ్రెస్, బి.ఆర్.ఎస్ పార్టీలు విగ్రహాల విషయంపై మాట్లాడుతున్నారని విమర్శించారు.

పిటిసి కరీంనగర్

CM-TRIBUTES

1980 వ దశకంలోనే దేశానికి సాంకేతిక పరిచయం చేసిన వ్యక్తి మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా రేంవత్ రెడ్డి హైదరాబాద్ లోని సోమాజీ గూడలో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

MIDDAY

**PM-RAJIV**: Prime Minister Narendra Modi has paid tribute to former Prime Minister Rajiv Gandhi on his birth anniversary today. The Leader of the Opposition in the Lok Sabha and Congress MP Rahul Gandhi visited Veer Bhoomi in New Delhi to offer his floral tributes to Rajiv Gandhi. NSD 4

**PREZ – GEOSCIENCE:** President Droupadi Murmu has stressed the need to make country's forecasting system foolproof and more accurate so that the loss of lives due to disasters can be minimized. Addressing the gathering after presenting the National Geoscience Awards at Rashtrapati Bhawan today, the President mentioned that the National Landslide Forecasting Centre is being set up in Kolkata to issue early warning bulletins for all landslide-prone states. President Murmu said that it is important for India to become self-reliant in mineral production to become a developed nation by 2047. The President highlighted that several steps have been taken for the development of the mineral sector. She said that the reforms and innovations being undertaken in the country are not only